# సర్వాంగ సుందరంగా..

# ఎగ్జిక్యూటివ్ పార్క్

గ్రేటర్‌లో ఓ వినూత్న ప్రాజెక్టు ముస్తాబైంది. ఎగ్జిక్యూటివ్ పార్క్ పేరుతో అప్పాజంక్షన్ సమీపంలోని పీరంచెరువులో గిరిధారి కన్‌స్ట్రక్షన్స్ దీనిని నిర్మించింది. జీవో నెం. 86 నిబంధనలకు అనుగుణంగా నగరంలో నిర్మాణం పూర్తిచేసుకున్న అతికొద్ది ప్రాజెక్టుల్లో ఇదీ ఒకటి. అన్ని హంగులతో తీర్చిదిద్దిన ఈ ప్రాజెక్టులో ఇటీవల సంస్థ ఓ భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పలువురు కొనుగోలుదారులకు ఫ్లాట్లను అందజేసింది.







'కొనుగోలుదారుల కలలను వాస్తవం చేస్తూ.. మాంద్యాన్ని సైతం లెక్కచేయకుండా నగరంలో ప్రప్రథమంగా సర్వహంగులతో, సకల సదుపాయాలతో, అతిసుందరంగా ముస్తాబైన ప్రాజెక్టే ఎగ్జిక్యూటివ్ పార్క్' అని గిరిధారి కన్‌స్ట్రక్షన్స్ గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ ఇంద్రసేనా రెడ్డి అన్నారు. సారాంశం ఆయన మాటల్లోనే...

'భాగ్యనగరంలో గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులకు గల ఆదరణ అంతాఇంతా కాదు. అయితే మిగిలిన ప్రాజెక్టులతో పోలిస్తే మా ప్రాజెక్టు భిన్నమని రుజువు చేయడానికి.. 'ఎగ్జిక్యూటివ్ పార్క్'కు శ్రీకారం చుట్టాం. ప్రశాంతమైన వాతావరణంలో నివసించాలని భావించే కొనుగోలుదారుల కలలను వాస్తవం చేశాం. ఆధునిక జీవనానికి ఎగ్జిక్యూటివ్ పార్క్ సరికొత్త చిరునామా కావాలనే లక్ష్యంతో.. సకల సదుపాయాలకు శ్రీకారం చుట్టి వాటిని నిజం చేశాం. అంతర్జాతీయ నిర్మాణ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా.. ఇటు ఐటీ కారిడార్‌కు, అటు అంతర్జాతీయ విమానాశ్రయానికి అత్యంత చేరువలో ప్రాజెక్టును పూర్తి చేశాం.

## క్లబ్‌హౌస్...

విరామం లేకుండా ఫోన్‌కాల్స్, ఈ-మెయిల్స్, ఆఫీస్‌లో క్షణం తీరికలేకుండా జరిగే సమావేశాలు.. ఆఫీసు నుంచి బయటకొస్తే రోడ్లపై ట్రాఫికర్.. ట్రాఫిక్ పద్మవ్యూహం నుంచి బయటపడి ఇంటికి చేరుతాం. అలా ఒత్తిడి నుంచి మనశ్శాంతిని కోరుకునే వారికి, అటు పనిని ఇటు జీవితాన్ని సమపాళ్లలో ఆస్వాదించాలనుకునేవారికి ఎగ్జిక్యూటివ్ పార్క్ చక్కగా నప్పుతుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన క్లబ్‌హౌస్ ఉద్దేశం కూడా ఇదే. ఇందులోని జిమ్, స్పా, చిల్డ్రన్ ప్లే ఏరియా వంటివి లగ్జరీకి మారుపేరుగా నిలుస్తాయి. అలాగే ప్రాంగణంలో నిర్మించిన దేవాలయం.. మెడిటేషన్ హాల్ ఆధ్యాత్మికంగా ఎంతో తోడ్పడుతాయి.

## 322 ఫ్లాట్లు..

ఏడు టవర్లతో.. 322 ఫ్లాట్లు గల అత్యాధునిక నివాస సముదాయమే 'ఎగ్జిక్యూటివ్ పార్క్'. దీనిని ఎనిమిదిన్నర ఎకరాల్లో అభివృద్ధి చేశాం. ఇందులోని జాగింగ్ ట్రాక్, టెన్నిస్ కోర్ట్, స్క్వాష్ కోర్ట్, ఇండోర్‌గేమ్స్.. చుట్టుపక్కల పచ్చిక బయళ్లు.. మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. అలాగే చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రైన్ మోడల్ ప్లే స్కూల్ జూన్‌లో అందుబాటులోకి వస్తుంది. రెండోదశ నిర్మాణ పనులు కూడా త్వరలో చేపడతాం. ఇందులో 196 ఫ్లాట్లు అందుబాటులో ఉంటాయి.